# India-Serbia Foreign Office Consultations

February 03, 2023

# భారత్-థాయ్‌లాండ్ విదేశాంగ కార్యాలయాల మధ్య చర్చలు

ఫిబ్రవరి 03, 2023

భారత్, సెర్బియా మధ్య 8వ విడత విదేశాంగ శాఖ స్థాయి సంప్రదింపులు 2023 ఫిబ్రవరి 03న న్యూఢిల్లీలో నిర్వహించబడ్డాయి. విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి (వెస్ట్) శ్రీ సంజయ్ వర్మ భారత బృందానికి సారథ్యం వహించగా, సెర్బియా బృందానికి సెర్బియా ద్వైపాక్షిక సహకారం మరియు విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అంబాసిడర్ వ్లాదిమిర్ మారిచ్ నేతృత్వం వహించారు.

2. దీర్ఘకాలంగా ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్న నేపథ్యంలో భారత్ మరియు సెర్బియా మధ్య సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలు నెలకొన్నాయి. చర్చల్లో భాగంగా, వాణిజ్యం మరియు ఆర్థిక సంబంధాలు, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, సంస్కృతి మరియు ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలకు సంబంధించి ప్రస్తుత ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా సమీక్షించారు.

3. భారత్ పొరుగుదేశాలు, ఉక్రెయిన్, మరియు ఐక్యరాజ్య సమితిలో పరిణామాలు సహా ఇరు దేశాల ప్రయోజనాలు ఇమిడి ఉన్న ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ఇరు వర్గాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి. జీ20కి అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో భారత్ ప్రాధాన్యతలు, గ్లోబల్ సౌత్ సమస్యల పరిష్కార దిశగా భారత్ చేస్తున్న కృషి తదితర అంశాలు సెర్బియా బృందానికి వివరించబడ్డాయి.

4. ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకునేందుకు తోడ్పడుతున్న సమాలోచనలను తరచుగా, స్థిరంగా నిర్వహించాలని ఇరు పక్షాలు తీర్మానించాయి. ఇరుపక్షాలకు అనుకూలమైన తేదీల్లో తదుపరి విదేశాంగ శాఖ స్థాయి సంప్రదింపులు బెల్గ్రేడ్‌లో నిర్వహించబడతాయి.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 03, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.